**:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::**

**:: రచన :- భద్రాచల శ్రీ రామదాసు కీర్తన – 18.09.2022 ::**

**:: గానం :- శ్రీ జి. మధుసూదనరావు బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::**

**01.** పల్లవి : పాహి రామప్రభో పాహి రామప్రభో । పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో ॥
పాహి రామప్రభో పాహి రామప్రభో । పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో ॥
॥ పాహి రామప్రభో ॥

**02.** చరణం : ఇందిరా హృదయారవిందాది రూఢ । సుందరాకార ఆనంద రామప్రభో ।
ఎందునే చూడ మీ సుందరానందము । కందునో కన్నులింపొంద రామప్రభో ॥
॥ పాహి రామప్రభో ॥

**03.** చరణం : బృందారకాది బృందార్చిత పదార । విందముల సందర్శితానంద రామప్రభో ।
తల్లివి నీవె మా తండ్రివి నీవె । మా దాతవు నీవె మా భ్రాత రామప్రభో ॥
॥ పాహి రామప్రభో ॥

**04.** చరణం : శ్రీరామ రామేతి శ్రేష్ఠ మంత్రము । సారె సారెకును వింతగా చదువు రామప్రభో ।
శ్రీరామ నీ నామ చింతనామృత పాన । సారమే నాదు మదిగోరు రామప్రభో ॥
॥ పాహి రామప్రభో ॥

**05.** చరణం : కలికి రూపము దాల్చి కలియుగంబున నీవు । వెలసితివి భద్రాద్రి నిలయ రామప్రభో ।
అవ్యయుడవైన ~~ఈ~~ అవతారముల వలన । దివ్యులైనారు మునులయ్య రామప్రభో ॥
॥ పాహి రామప్రభో ॥

**06.** చరణం : పాహి శ్రీరామ నీ పాద పద్మాశ్రయుల । పాలింపుమా భద్రశీల రామప్రభో ।
పాహి రామప్రభో పాహి రామప్రభో । పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో ॥
॥ పాహి రామప్రభో ॥